# ఈ నెలలో వి.ఎస్.టి.జంక్షన్ ఫ్లై ఓవర్ల నిర్మాణాల ప్రారంభోత్సవం : మంత్రి నాయిని

జి.హెచ్.ఎం.సి. వారు వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి ప్రణాళిక ( స్ట్రాటజిక్ రోడ్ డెవలప్ మెంట్ ప్లాన్ )లో బాగంగా దాదాపు 426 కోట్లతో చేపట్టనున్న వి.ఎస్.టి. జంక్షన్ అబివృద్ధి మరియు రోడ్ల వెడల్పు పనులపై రాష్ట్ర హోం మరియు కార్మిక శాఖ మంత్రి నాయిని నరసింహా రెడ్డి బుధవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో సమీక్షించారు. ఈ నెలలో ప్రారంబోత్సవ కార్యక్రమం జరగనుందని దానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర మంత్రి కె.టి.రామారావు హాజరుకానున్నారని తెలియజేశారు. జి.హెచ్.ఎం.సి. కమీషనర్ బి.జనార్ధన్ రెడ్డి , హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్.ఎస్.బి. ఎం.డి. దానకిశోర్, హైదరాబాద్ జాయింట్ కలెక్టర్ శ్రీవాత్సవ్ కోట తదితరులతో సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సమావేశంలో మాట్లాడుతూ ఈ పథకం క్రింద ఇందిరా పార్క్ నుండి వి.ఎస్.టి. జంక్షన్ వరకు మరియు రాంనగర్ నుండి బాగ్ లింగంపల్లి వరకు రోడ్లను వెడల్పు చేయడంతో పాటు ఫ్లై ఓవర్ లను నిర్మించేందుకు ప్రభుత్వం 426 కోట్ల రూపాయలను కేటాయించారన్నారు. రాంనగర్ నుండి బాగ్ లింగంపల్లి రోడ్డు వరకు లేన్ బై డైరెక్షనల్ ఇండిపెండెంట్ ఫ్లై ఓవర్ ఒక కి.మీ. మేరకు నిర్మించనున్నామని వెల్లడించారు. రోడ్ల వెడల్పు , ఫ్లై ఓవర్ ల నిర్మాణం కోసం ఆర్.టి.సి.కి చెందిన

భూమి , వి.ఎస్.టి. కు చెందిన భూమి అవసరం ఉందని అదే విదంగా విద్యుత్ శాఖ భూమికి ప్రత్యామ్నాయంగా కొంత భూమిని సేకరించామని మంత్రి తెలియజేశారు. ఇందిరా పార్క్ నుండి వి.ఎస్.టి. మెయిన్ రోడ్డు వరకు మరియు రాంనగర్ నుండి బాగ్ లింగంపల్లి వరకు ప్రస్తుతం ఉన్న 80 ఫీట్ల రోడ్డుకు అదనంగా మరొక 80 ఫీట్ల రోడ్డును నిర్మించాల్సి ఉందని తదనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. కార్పొరేటర్లు వి.శ్రీనివాస్ రెడ్డి,లాస్య నందిత, ముఠా పద్మ , హేమలత తదితరులు పాల్గొన్నారు.